


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


టీజీ 20 ఆటగాళ్ల వేలం: తిలక్ వర్మ కోసం పోటాపోటీ...


Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 159 పేజీలు - 08 వెల - 05/-

సోమవారం 08-07-2026


# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

'ఎంఎంసీ' పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు

- బీజేపీలో ఉండి ఇంకోపార్టీ సహకారం తీసుకుంటున్నాడు
- గతంలో ఇలాచేస్తేనే ఆయన్ని ప్రజలు ఓడించారు
- రాష్ట్రంపట్ల బాధ్యత లేనట్టే వ్యవహరిస్తున్నారు





రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అహ్మదాబాద్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నారనీ, తెలంగాణలో మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ మురికి నల్లగొండ ప్రజలకు కాలుష్యమై కాటేస్తున్నదనీ, ఒక వైపు ఫ్లోరైడ్ సమస్య, రెండో వైపు మూసీ కాలుష్యం, మరోవైపు చచ్చిన శవాల కళేబరాలు నల్లగొండ జిల్లాకు కొట్టుకొస్తుంటే ఆ ప్రాంత ప్రజలు మూసీ ప్రక్షాళన చేయాలని కోరుతున్నారని తెలిపారు. మూసీ బాధితులకు ఇంటికి ఇల్లు, ఉపాధికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామంటే కేంద్రమంత్రి ఎందుకు ముందుకురావట్లేదని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు అనుమతులు తేవాల్సిన బాధ్యత ఆయనకు లేదా అడిగారు. ఢిల్లీ తర్వాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రోరైల్ ఇప్పుడు 9వ స్థానానికి పడిపోయిందనీ, దీన్ని 122 కి.మీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే దాన్నకి కూడా కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. రీజనల్ రింగ్ రోడ్డు వస్తే 360 కిలో మీటర్లు అభివృద్ధి జరుగుతుందనీ, గడిచిన రెండున్నరేండ్లలో అభివృద్ధి పనుల సహకారం కోసం 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, ఐదు సార్లు ప్రధాని మోడీని కలిసినా పనులు ఆగుతున్నాయంటే దానికి కారణం కిషన్‌రేడ్డే కాదా అని ప్రశ్నించారు. మూసీకి నిధులు, మెట్రోకు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలన్న బాధ్యత ఈ ప్రాంత బీజేపీ నేతలకు లేదా అని అడిగారు. ఈనెల 15లోపు కేంద్రం 75 లక్ష?ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనకుంటే,

మిగతా 2లో

# ఏపీలో '108' సేవలకు కొత్త రూపు



- ఆంధ్రప్రదేశ్‌లో సమూలంగా మారిన 108 అంబులెన్స్ సేవలు
- జూన్ 2025 నుంచి మే 2026 వరకు 7.78 లక్షల అత్యవసర కేసులకు సేవలు
- భవ్య హెల్త్ కేర్‌తో కలిసి అధునాతన టెక్నాలజీ వినియోగం
- 1.13 లక్షల రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స

మిగతాది 2లో

# పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు



- ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు
- నాయకుల మధ్య విభేదాలు, క్రమశిక్షణ లోపించడమే కారణం
- ఈ మేరకు నిర్ణయం తీసుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- ప్రకాశం జిల్లా తర్వాత నెల్లూరు కమిటీపై వేటు
- కొత్త కమిటీ నియామకం వరకు కేంద్ర కార్యాలయం పర్యవేక్షణ

జనసేన పార్టీలో ప్రక్షాళన దిశగా అధినేత పవన్ కల్యాణ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పార్టీ కమిటీలన్నింటినీ రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.

నెల్లూరు జిల్లాలో నాయకుల మధ్య తీవ్రమైన విభేదాలు, క్రమశిక్షణారాహిత్యం పెరిగిపోయిందని పార్టీ అధిష్ఠానం దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. నాయకులు పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, వారి వైఖరి వల్ల కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జన సైనికులు, పార్టీ మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు అందాయని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. "క్రమశిక్షణ లేని చోట వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేం. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అని పవన్ వివరించారు. కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని కూడా ఇదే కారణాలతో రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదే తరహా చర్యను ఇప్పుడు నెల్లూరు జిల్లా విషయంలోనూ తీసుకున్నట్లు తెలిపారు.

మిగతాది 2లో

# రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- మీకు హిట్లరే స్ఫూర్తి అంటూ ఎద్దేవా
- మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా అని విమర్శ
- తమ పాలన అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణమని వెల్లడి
- బెంగళూరులో రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా పోస్ట్

మిగతాది 2లో

# రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్

- రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే పయనిస్తున్నారని విమర్శలు
- కేసీఆర్‌ను ప్రజలు ఫామ్‌హౌస్‌కే పరిమితం చేశారని వ్యాఖ్య
- విదేశీ వ్యామోహంతో ప్రజల సమస్యలు మరచిన రేవంత్‌కు అదే గతి తప్పదన్న కిషన్ రెడ్డి
- తెలంగాణలో పాలన మారినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శ

2

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పట్టిన గతే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అబద్ధపు హామీలు, అసమర్థ పాలనతో

# అక్కడ వైసీపీ ఖాళీ... చోద్యం చూస్తున్నారా ?



ఉత్తరాంధ్రా అంటేనే టీడీపీకి కంచుకోట అని చెబుతారు. అందులోనూ శ్రీకాకుళం జిల్లా విషయానికి వస్తే పెట్టని కోటగా కూడా పేర్కొంటారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో తప్ప ఎపుడూ టీడీపీ ఓడినదీ వాడినదీ అసలు లేనే లేదు. 2019 ఎన్నికల్లో ఓటమికి బదులు అన్నట్లుగా 2024లో మొత్తానికి మొత్తం అసెంబ్లీ సీట్లను గెలిచి తన సత్తా చాటిన టీడీపీ మిత్రపక్షాలు జనసేన బీజేపీలతో కలసి పటిష్టంగా ఉంది. ఇక ఎక్కడికక్కడ అన్నీ సరిచూసుకుంటూ మంచి దూకుడు మీద సైకిల్ సవారీ సాగుతోంది. ఉద్దండులైన నేతలు ఎందరో శ్రీకాకుళం జిల్లా టీడీపీకి ఉన్నారు. దాంతో పార్టీ బలంగా ఉంది. అదే సమయంలో ఓడిన తరువాత పెద్దగా సౌండ్ చేయని పరిస్థితులలో వైసీపీ ఉందని అంటున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే మెజారిటీలో వైసీపీ వీక్ గానే ఉంది అని అంటున్నారు. ఆముదాలవలస, శ్రీకాకుళం, టెక్కలి, పాతపట్నం, ఇచ్ఛాపురంలలో టీడీపీ జోరు సాగుతూంటే పలాస, నరసన్నపేట, ఎచ్చెర్లలో పార్టీ కొంత గట్టిగా కనిపిస్తోంది . ఇక పాలకొండ ఎస్టీలో నాయకత్వం నైరాశ్యంలో ఉంటే రాజాంలో వైసీపీ బలంగా ఉన్నా వర్గ పోరు పీడిస్తోంది అని అంటున్నారు. వీటి అన్నింటి కంటే ఎక్కువ డేంజర్ పాతపట్నంలోనే వైసీపీకి ఉందని అంటున్నారు. అక్కడ వైసీపీ నానాటికీ వెరీ వీక్ అయిపోతోంది

# పేపర్ లీక్ అంటే తెలుసా?




- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతారా : ?ఎన్టీఏ పై పార్లమెంటరీ ప్యానెల్ ఆగ్రహం
- పరీక్ష నిర్వహణపై ఎన్టీఏ కు ప్రశ్నావళి పంపిన పార్లమెంటరీ ప్యానెల్
- ఆన్-స్క్రీన్ మార్కింగ్, ఓఎస్ఎమ్ టెండర్ల అక్రమాలపై సీబీఎస్సీని నిలదీత

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నీట్-యూజీ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఆన్-స్క్రీన్ మార్కింగ్ సిస్టమ్ పరిణామాలపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఆగ్రహం వ్యక్తంచేసింది. పేపర్ లీక్ అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం ఇవ్వాలని ఎన్టీఏను సూటిగా ప్రశ్నించింది. ఎన్టీఏ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో ఎప్పుడైనా పేపర్ లీక్‌లు జరిగాయా? లేదా? అనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరింది. నీట్ పేపర్ లీక్‌తోపాటు సీబీఎస్సీ

# ఏపీలో రేర్ ఎర్త్ హబ్.. రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ




- ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన
- నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు
- భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

మిగతాది 2లో

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

రీజనల్ రింగ్ రోడ్డు వస్తే 360 కిలో మీటర్లు అభివృద్ధి జరుగుతుందనీ, గడిచిన రెండున్నరేండ్లలో అభివృద్ధి పనుల సహకారం కోసం 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, ఐదు సార్లు ప్రధాని మోడీని కలిసినా పనులు ఆగుతున్నాయంటే దానికి కారణం కిషన్‌రేడ్డే కాదా అని ప్రశ్నించారు. మూసీకి నిధులు, మెట్రోకు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలన్న బాధ్యత ఈ ప్రాంత బీజేపీ నేతలకు లేదా అని అడిగారు. ఈనెల 15లోపు కేంద్రం 75 లక్ష?ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనకుంటే, అప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంగతి చెప్తామని హెచ్చరించారు. తుమ్మిడి హెట్టికి సైతం ఆయనే అడ్డుపడుతున్నారనీ, మహారాష్ట్ర సీఎంకు పదిసార్లు లేఖలు రాసినా సమాధానం ఎందుకు రావట్లేదో అర్థం చేసుకోవాలన్నారు.

బీజేపీలో ఉంటూనే తెరవెనుక నుంచి మరోపార్టీ సహకారాన్ని ఆయన తీసుకుంటున్నారనీ, గతంలో ఇలా చేస్తేనే ప్రజలు ఆయన్ని ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు అనుమతుల కోసం కేంద్రమంత్రుల దగ్గరికి వస్తానన్నా, కిషన్‌రెడ్డి తీసుకెళ్లట్లేదనీ, కుమ్మక్కు రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో ఆయనకు గండపెండేరం తొడుగుతామని చెప్పారు. ఆదివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పదెకరాల్లో రూ.98 కోట్లతో నిర్మించనున్న 'ఎంఎంసీ' భవన నిర్మాణం, రూ.960 కోట్లతో ఏటీసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజీ జంక్ష?న్‌లో 6 లైన్ల పై ఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసమే 'క్యూర్'ను ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లా కనెక్ష?న్ కావాలన్నా, ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏదైనా అధికారిని కలవాలంటే ట్యాంక్ బండ్ దగ్గరికి పోవాల్సి ఉండేదనీ, అంతదూరం వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే పాలనను వికేంద్రీకరించామన్నారు.

జోనల్ కమిషనర్‌కు ఉండే పరిధే డీసీపీకి కూడా ఉంటుందనీ, అన్ని శాఖల సమన్వయం కోసమే జీహెచ్‌ఎంసీని మూడుగా విభజించామని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనకు సరైన సహకారం అందకపోవడంతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని, ముఖ్యంగా ఉప్పల్, మల్కాజిగిరి ప్రాంతాల్లో ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని అంగీకరించారు. గతంలో నగరంలో జీపీలు, జెడ్పీ, మున్సిపాల్టీలు, జీహెచ్‌ఎంసీ ఇలా నాలుగు రకాల పరిపాలనా విభాగాలు ఉండటంతో సహకారం సరిగ్గా అందక ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తయారుచేయడంతోపాటు రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపలనే దాదాపు 2100 స్కోయర్ కిలోమీటర్ల ప్రాంతంలో 1 కోటీ 34 లక్ష?ల జనాభా ఉందనీ తెలిపారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వీరిందరికీ మౌలిక వసతులు కల్పిండానికి, పరిపాలనా సమన్వయం కోసం 'క్యూఆర్'గా నామకరణం చేసి జీహెచ్‌ఎంసీని 3 మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటోన్మెంట్ కారిడార్ ఎలివేటెడ్ నుంచి శామిర్‌పేట మెట్రో విస్తరణ పనులతో సహా అన్ని పనులూ పూర్తి చేస్తామన్నారు. గండిపేట నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ ఫేజ్1 మొదటి విడతగా పని చేస్తున్నామనీ, ఫేజ్ 2లో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు 100 రోజుల్లో మూసీ ప్రక్ష?ళన పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

# పేపర్ లీక్ అంటే తెలుసా?

ఎన్టీఏను సూటిగా ప్రశ్నించింది. ఎన్టీఏ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో ఎప్పుడైనా పేపర్ లీక్‌లు జరిగాయా? లేదా? అనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరింది. నీట్ పేపర్ లీకేతోపాటు సీబీఎస్ఈ ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంలో అక్రమాలపై పార్లమెం టరీ స్థాయీ సంఘం విచారణ జరుపుతోంది. నీట్ పేపర్ లీక్ కాలేదని, కేవలం ఒక గెస్ పేపర్‌లోని కొన్నిప్రశ్నలు మాత్రమే సోషల్ మీడియాలో సర్కులేట్ అయ్యాయని ఎన్టీఏ బృందం స్థాయీసంఘానికి వివరించింది. ఎన్టీఏ సమాధానంపై అసహనం వ్యక్తంచేసిన స్థాయీ సంఘం, పేపర్ లీకేజీపై ఎన్టీఏకు ఉన్న అవగాహనపై సుదీర్ఘ ప్రశ్నావళిని జారీ చేసింది. రేపటిలోపు వాటికి లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. ఓఎస్ఎం విధానానికి సంబంధించి సీబీఎస్ఈ కి కూడా ప్రశ్నావళిని పంపించింది. ఈనెల పదో తేదీ వరకు సమాధానం చెప్పాలని స్థాయీ సంఘం సూచించింది. మరోవైపు, సీబీఎస్ఈ నుంచి వివరణాత్మక సమాధానాలు కోరింది పార్లమెంటరీ కమిటీ. గతం లో పేలవమైన పనితీరు కనబరిచిన రికార్డు ఉన్న బిడ్డర్లను అనర్హులుగా ప్రకటించే నిబంధనను ఎందుకు తొలగించారని ప్రశ్నించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. గతంలో బ్లాక్‌లిస్ట్ అయిన కంపెనీలు కూడా పాల్గొనేలా నిబంధనలను ఎందుకు మార్చారని ప్రశ్నించింది. కంపెనీ కనీస టర్నోవర్‌ను ప్రత్యేకంగా రూ.50 కోట్లుగా ఎందుకు నిర్ధారించారు? అలాగే, ఆర్ఎఫ్‌పీ నిబంధనలు, సొంత డేటా సెంటర్లు ఉన్న కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉండటం నుంచి, కేంద్ర సాంకేతిక శాఖ-ప్యానెల్ డేటా సెంటర్లను ఉపయోగించే వారికి అనుకూలంగా ఎందుకు మారాయి? రోబోటిక్ స్కానర్ కోసం ఉన్న నిబంధనను తొలగించి, దాని స్థానంలో సాధారణ స్కానర్లను ఎందుకు చేర్చారు? పేపర్ స్లైసింగ్(బైండింగ్) కత్తిరించకుండా స్కాన్ చేయాలన్న నిబంధనను ఎందుకు తొలగించారు? ఇక, స్కానింగ్ రిజల్యూషన్‌ను 300 డీపీఐ నుంచి 200 డీపీఐకి ఎందుకు తగ్గించారు? గతంలో కనీసం ఒకే ప్రాజెక్టులో 5 లక్షల మంది విద్యార్థుల నివేదికలను నిర్వహించిన అను భవం ఉండాలనే నిబంధనను ఎందుకు మార్చారు? అని ప్యానెల్ ప్రశ్నించినట్టు తెలిపాయి.

ఓఎస్ఎం సిస్టమ్ కోసం గతంలో (2025 ఫిబ్రవరి, మే, ఆగస్టు)లో జారీ చేసిన సంబంధిత పత్రాలను కమిటీకి సమర్పించాలని ప్యానెల్ సీబీఎస్ఈని కోరిందని, అయితే సీబీఎస్ఈ దానికి కట్టుబడి లేదని వర్గాలు తెలిపాయి. అలాగే, ఓఎస్ఎం డ్రై రన్ పరిశీలకుల నివేదికపై తీసుకున్న చర్యను, అలాగే బోర్డు ఆ పరిశీలకుల నివేదికను విద్యా మంత్రిత్వ శాఖతో చర్చించిందా అనే విషయాన్ని కూడా తెలియజేయాలని ప్యానెల్ సీబీఎస్ఈని కోరింది. నీట్ పరీక్ష రద్దు ఇదిలా ఉండగా, మే 3న జరిగిన నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం తీవ్ర దుమారం సృష్టించింది. దీంతో ఎన్‌టీఏ పనితీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, నీట్ రీ ఎగ్జామ్ను జూన్ 21న నిర్వహిస్తామని ఎన్టీఏ ధ్రువీకరించింది. మరోవైపు, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేసు నమోదు చేసిన సీబీఐ ప్రస్తుతం దర్యాప్తు కొనసాగిస్తోంది.

# అక్కడ వైసీపీ ఖాళీ...చోద్యం చూస్తున్నారా ?

ఇక పాలకొండ ఎస్టీలో నాయకత్వం నైరాశ్యంలో ఉంటే రాజాంలో వైసీపీ బలంగా ఉన్నా వర్గ పోరు పీడిస్తోంది అని అంటున్నారు. వీటి అన్నింటి కంటే ఎక్కువ డేంజర్ పాతపట్నంలోనే వైసీపీకి ఉందని అంటున్నారు. అక్కడ వైసీపీ నానాటికీ వెరీ వీక్ అయిపోతోంది అని చెబుతున్నారు. ఒకనాడు జెండా పాతినా : వైసీపీ ఆవిర్భవించాక 2014, అలాగే 2019లలో వరసగా రెండు సార్లు గెలిచి బలంగా జెండా పాతిన పాతపట్నంలో 2024 ఎన్నికల తరువాత మాత్రం వేగన్గా పరిణామాలు మారిపోతున్నాయి. ఇక్కడ కూటమి వైసీపీని బలంగా గురి పెట్టింది. టీడీపీ జనసేన అయితే ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేశాయి. వైసీపీ నుంచి పెద్ద ఎత్తున క్యాడర్ ని లీడర్స్ ని తమ వైపునకు తిప్పుకుంటున్నాయి. దాంతో ఫ్యాన్ నీడన వీడి సైకిలెక్కుతున్న వారు గాజు గ్లాస్ పట్టుకుంటున్న వారూ ఎక్కువైపోతున్నారు. లేటెస్ట్ గా చూస్తే టీడీపీ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీని కంటే ముందు జనసేనలోకి కీలక నేతలు వెళ్ళిపోయారు. ఇలా చూస్తుంటే వైసీపీ కూసాలు కదిలిపోతున్న పరిస్థితి ఉందని అంటున్నారు. ఇక పాతపట్నంలో వర్గ పోరు ఉంది. అది వైసీపీ అధికారంలో ఉన్నప్పటి నుంచి ఉంది. నాడు ఎమ్మెల్యేగా వ్యవహరించిన రెడ్డి శాంతి వైఖరి పట్ల అసంతృప్తి చెందిన నాయకులు అంతా వర్గాలుగా విడిపోయారు. 2021లో జిల్లాలో మొత్తం అన్ని జెడ్పీటీసీలను గెలిచిన వైసీపీ పాతపట్నం నియోజకవర్గం హీరమండలం జెడ్పీటీసీని కోల్పోయింది. జిల్లాలో కోల్పోయిన ఏకైక జెడ్పీటీసీ సీటు ఇదే. పైగా ఈ సీటు నుంచి పోటీ చేసింది ఎవరో కాదు ఎమ్మెల్యే కుమారుడు. మరి వైసీపీలో పోరే ఆయన్ని ఓడించింది అని చెప్పుకున్నారు. 2024లో ఎమ్మెల్యేని మార్చాలని కోరినా ఫలితం లేదని అంటున్నారు దాంతో ఆమె ఓటమి పాలు అయ్యారు.



# టీజీ 20 ఆటగాళ్ల వేలం: తిలక్ వర్మ కోసం పోటాపోటీ...

తెలంగాణలోని స్థానిక క్రికెట్ ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ టీ20 (టీజీ20) లీగ్ తొలి సీజన్ ఆటగాళ్ల వేలం ప్రక్రియ ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. రామోజీ ఫిల్మ్ సిటీలోని ప్రిన్సెస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరుగుతున్న ఈ వేలంలో యువ సంచలనం, టీమిండియా ఆటగాడు తిలక్ వర్మ రికార్డు ధర పలికాడు. ఐకాన్ ప్లేయర్ల జాబితాలో ఉన్న తిలక్ వర్మను 'మెదక్ ఫాల్కన్స్' ఫ్రాంచైజీ ఏకంగా రూ.33 లక్షల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. ఈ వేలం కోసం సుమారు 1300 మందికి పైగా హెచ్ సీఏ రిజిస్టర్డ్ క్రికెటర్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, తుది జాబితాలో 160 మంది ఆటగాళ్ళు వేలానికి వచ్చారు. 8 ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొంటున్నాయి. ప్రతి ఫ్రాంచైజీకి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రూ.60 లక్షల పర్సును కేటాయించారు. ఐకాన్ ప్లేయర్ల జాబితాలో ఉన్న తిలక్ వర్మ కోసం మెదక్ ఫాల్కన్స్, పాలమూరు స్ట్రైకర్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన బిడ్డింగ్‌లో మెదక్ ఫ్రాంచైజీ భారీ ధరకు తిలక్‌ను సొంతం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌ను 'వరంగల్ వారియర్స్' ఫ్రాంచైజీ రూ.14 లక్షలకు దక్కించుకుంది. అయితే, సిరాజ్ కంటే ఎక్కువగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తనయుడు, దేశవాళీ సీనియర్ పేసర్ సీవీ మిలింద్ ధర పలకడం విశేషం. మిలింద్‌ను 'అన్విత ఖమ్మం ఏసెస్' జట్టు రూ.17 లక్షలకు కొనుగోలు చేసింది. ఇది దేశవాళీ టోర్నీల్లో ఆటగాళ్ల ప్రదర్శనకు ఫ్రాంచైజీలు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. ఇతర కీలక ఆటగాళ్లలో రవికిరణ్‌ను పాలమూరు స్ట్రైకర్స్ రూ.13 లక్షలకు, రవితేజను మెదక్ జట్టు రూ.12 లక్షలకు, అమన్ రావును వరంగల్ వారియర్స్ రూ.12 లక్షలకు కొనుగోలు చేశాయి. తనయ్ త్యాగరాజన్ (రంగారెడ్డి), ప్రగ్యాన్ రెడ్డి (పాలమూరు), అజయ్‌దేవ్ గౌడ్ (హైదరాబాద్), మహ్మద్ అర్బాజ్ అహ్మద్ (నల్గొండ), అభిరత్ రెడ్డి (హైదరాబాద్) వంటి ఆటగాళ్లు రూ.11 లక్షల చొప్పున ధర పలికారు. మరో ఐకాన్ ప్లేయర్ తన్మయ్ అగర్వాల్‌ను కరీంనగర్ డైమండ్స్ రూ.8 లక్షలకు సొంతం చేసుకుంది. ప్రముఖ అక్షనీర్ చారు శర్మ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ ప్రొఫెషనల్‌గా సాగుతోంది. ఈ లీగ్‌లో మొత్తం 8 జట్ల మధ్య 21 రోజుల పాటు 32 మ్యాచ్‌లు జరగనున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం ఈ టోర్నమెంట్‌కు వేదిక కానుంది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు చూపిస్తున్న ఆసక్తి, కురిపిస్తున్న కాసుల వర్షం చూస్తుంటే తొలి సీజన్ టీజీ20 లీగ్ విజయవంతం కావడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో రేర్ ఎర్త్ హబ్..
### రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే భారీ ఖనిజ వనరులను ఉపయోగించుకుని, ఒక డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. అలాగే, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ ఒ రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు, నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు భాగస్వామ్యం వహించాలని కోరాను" అని తెలిపారు. మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని కూడా లోకేష్ సందర్శించారు. ఈ పర్యటన తనకు ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని, విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా ఈ మ్యూజియం నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం..
### ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు



ఈ నిర్ణయంతో జిల్లా సమన్వయ బాధ్యతలు చూస్తున్న వారితో సహా కమిటీల్లోని సభ్యులందరూ తమ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లయింది. కొత్త కమిటీని నియమించేంత వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తామని జనసేన స్పష్టం చేసింది.

## ఏపీలో '108' సేవలకు కొత్త రూపు

ఆంధ్రప్రదేశ్‌లో 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వం సమూలంగా ఆధునికీకరించి, లక్షలాది మందికి అత్యవసర సమయాల్లో ప్రాణదాతగా నిలుపుతోంది. "ప్రాణం కాపాడటంలో ప్రతి సెకను విలువైంది" అనే నినాదంతో పనిచేస్తూ, గత ఏడాది కాలంలోనే దాదాపు 7.78 లక్షల మందికి అత్యవసర సేవలు అందించినట్లు ఆదివారం ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. భవ్య హెల్త్ కేర్ భాగస్వామ్యంతో సంకీర్ణ ప్రభుత్వం ఈ సేవలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అధునాతన జీపీఎస్ ట్రాకింగ్, రియల్-టైమ్ ట్రాఫిక్ రూటింగ్, డిజిటల్ పేషెంట్ లాగ్స్ వంటి టెక్నాలజీని జోడించి, ప్రమాదం జరిగిన తర్వాత అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్'లో బాధితులకు సత్వర చికిత్స అందేలా చర్యలు తీసుకుంది. 2025 జూన్ నుంచి 2026 మే మధ్య కాలంలో 108 బృందాలు మొత్తం 7,78,799 ఎమర్జెన్సీ కాల్స్‌కు స్పందించాయి. ఇందులో 1,13,764 రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన చోటే స్థిరమైన చికిత్స అందించారు. అదేవిధంగా, గ్రామీణ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, 1,05,786 మంది గర్భిణులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించారు. ఇది మాతాశిశు మరణాల రేటును తగ్గించడంలో గణనీయంగా దోహదపడింది. ఇక ఇతర కేసుల వివరాలు చూస్తే, శ్వాసకోశ సమస్యలతో 97,118 మందికి, గుండె సంబంధిత సమస్యలతో 45,951 మందికి, పక్షవాతంతో బాధపడుతున్న 20,278 మందికి తక్షణ వైద్య సహాయం అందించారు. అంబులెన్సుల్లో అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) సిస్టమ్స్, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబడుతున్నాయని ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

## రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది: కిషన్ రెడ్డి



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పట్టిన గతే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అబద్ధపు హామీలు, అసమర్థ పాలనతో ప్రజాగ్రహానికి గురై ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో నడుస్తూ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారం మారినా ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరడం లేదని విమర్శించారు. అడ్డగోలు హామీలు, నమ్మకద్రోహంతో క్షేత్రస్థాయి సమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు. సొంత దేశంలో జరుగుతున్న అభివృద్ధిపై విమర్శలు చేస్తూ, విదేశాలపై వ్యామోహం చూపించడం ఇద్దరు ముఖ్యమంత్రుల్లోనూ చూశామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా విదేశీ భాషలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి కూడా కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందని కిషన్ రెడ్డి హెచ్చరించారు. చేతగాని పాలన అందిస్తున్న నేతల గ్రాఫ్ పాతాళానికి పడిపోవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

## రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కుల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

**వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జూన్ 8వ తేదీ (సోమవారం)న జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మండల కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమ సమయాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా సమర్పించడంతో పాటు, ఎవవనిశీఖిఎ.ఖజూ.గ్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, దాఖలు చేసిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో అధికారులకు వినతులు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# ఆదివారం సందర్భంగా దేవరగట్టు ఆలయంలో భక్తుల రద్దీ





హోళగుంద పల్లె వెలుగు జూన్ 07 ఆదివారం సందర్భంగా హొళగుంద మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దేవరగట్టు శ్రీ మళమల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మళమల్లేశ్వర స్వామివారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చనలు ఘనంగా నిర్వహించగా, అమ్మవారికి కుంకుమార్చన, ఆకు పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అలాగే ఆలయానికి విచ్చేసిన మహిళా భక్తులకు చిన్నారులు కుంకుమ, బండారు మెట్లకు అంటిస్తూ గిరి పైకి ఎక్కారు. ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఆకట్టుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాద వితరణ చేశారు. భక్తులు స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గడివేముల మండలంలో యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభం..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల యందు రాష్ట్ర ప్రభుత్వ మరియు గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారము నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా ప్రారంభింపబడినవి ఈ కార్యక్రమంలో ఈనెల 21వ తేదీ వరకు దాదాపు 14 రోజులపాటు ఈ కార్యక్రమం అన్ని గ్రామపంచాయతీలో మండలములోని అన్ని సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహింపబడును. యోగా మరియు ఆసనంల వల్ల కలుగు ప్రయోజనములను అభ్యాసకులకు తెలియజేయబడినది మండలంలోని అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది మెడికల్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తోపాటు డిప్యూటీ ఎంపీడీవో జిఎస్డబ్ల్యూఎస్ వారైనా వీరశేఖర్ పాల్గొన్నారు యోగాభ్యాసం ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించబడింది. మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రజలు ఉత్సాహవంతులు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గడివేముల ఎంపిడివో వాసుదేవ గుప్త తెలిపారు.

# తొలగించిన ప్రభుత్వ ఆస్పటల్ శానిటేషన్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి .

**☛కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరముల నుండి విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మీకు 50 సంవత్సరములు నిండినవి మీరు పని చేయలేరని నిర్ధాక్షణంగా నోటీసులు ఇవ్వకుండా కొత్తగా వచ్చిన పద్మావతి మెడికల్ ఏజెన్సీ వారు తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రభుత్వ ఆస్పటల్ ఆవరణలో నిరసనలో కూర్చున్న తొలగించిన శానిటేషన్ కార్మికులు తొలిసమ్మ, రమణమ్మ, సులోచన, రాజమ్మ, వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ, హరిప్రియ, వెంకట లచ్చమ్మ, సరస్వతి, లక్ష్మీదేవి, లక్ష్మీ నరసమ్మ, సునీత, వారి దగ్గరకు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పోయి వారు చేసే న్యాయమైన డిమాండ్లకు మద్దతు ప్రకటించడం జరిగింది .

అనంతరం మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో గత 20 సంవత్సరముల నుండి పారిశుద్ధ్య పనులు చేసుకుంటూ హాస్పటల్ ను శుభ్రపరుస్తూ కరోనా టైం లో వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా విధులు నిర్వహించిన వారిని నిర్దాక్షిణ్యంగా 50 సంవత్సరములు నిండినవని కొత్తగా వచ్చిన పద్మావతి మెడికల్ ఏజెన్సీ వారు తొలగించడం దుర్మార్గం ప్రభుత్వ ఉద్యోగులకు 62 సంవత్సరాల కు రిటర్మెంట్ ఉంటుంది కానీ పారిశుద్ధ్య కార్మికుల ఏ జీవో ప్రకారము విధుల నుండి తొలగించారు. కాంట్రాక్టు వారు బహిరంగ ప్రకటన ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం వారి అనుచరులకు మేలు చేకూరే విధంగా నడుచుకోవడం ఇది ప్రజాస్వామ్య వాదులు ఖండించాల్సిన విషయమని అన్నారు. అదేవిధంగా తొలగించిన 13 మంది కార్మికులను విధులలోకి తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మురళీధర్ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుశీలమ్మ డి శ్రీనివాసులు పాల్గొన్నారు .

# నంద్యాలలో 'ఫిట్ ఇండియా' సైకిల్ ర్యాలీ...

## ఫిట్‌నెస్‌పై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫిట్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాలో సరికొత్త ఉత్సాహంతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. యుగంధర్ బాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం అత్యంత విజయవంతంగా సాగింది. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం (డి పి ఓ) నుండి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ బొమ్మలసత్రం జంక్షన్ మీదుగా క్రాంతినగర్, రైతు నగర్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. అడిషనల్ ఎస్పీ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా సైక్లింగ్ చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు.

మారుతున్న జీవనశైలిలో శారీరక శ్రమ లోపించడం వల్ల వస్తున్న ఆరోగ్య సమస్యలపై యువతకు, ప్రజలకు ఈ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌ను ఒక భాగం చేసుకోవాలని, వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, సైక్లింగ్ వైపు మొగ్గు చూపాలని పోలీసులు పిలుపునిచ్చారు.

నగర వీధుల్లో సాగిన ఈ సైకిల్ ర్యాలీకి ప్రజల నుండి, ముఖ్యంగా క్రాంతి నగర్, రైతు నగర్ వాసుల నుండి విశేష స్పందన లభించింది.

?ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు.

- **నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి..**
- **చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి..**





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# గ్యాస్ ఇంధన ధరలు పెంపు దారుణం.

**☛మోదీ పాలన 12 ఏళ్లలో 43 లక్షల కోట్ల పన్నుల దోపిడీ.**

**☛రాష్ట్రం లో కూటమి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. గ్యాస్ ఇంధన ధరలు పెంపు దారుణమని దాసరి చింతలయ్య నంద్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు. మోదీ పాలన 12 ఏళ్లలో 43 లక్షల కోట్ల పన్నుల దోపిడీ జరిగిందని ఆరోపించారు.

రాష్ట్రం లో కూటమి అధికారం లో ఉందని ఈ రాష్ట్రంలో ధరలు తగ్గించేలా చంద్రబాబు సర్కారు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. మండపేటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ఇంధన విధానంపై తీవ్ర విమర్శలు చేశారు. గత 12 ఏళ్లలో పెట్రోల్, డీజిల్‌పై పన్నుల ద్వారా కేంద్రం రూ 43 లక్షల కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు. ఇది రోజుకు 1000 కోట్లకు సమానమని ఆరోపించారు. 2014 మేలో యూపీఏ హయాంలో పెట్రోల్ రూ 71.41, డీజిల్ రూ 56.71 ఉండగా, ప్రస్తుతం ఢిల్లీలో పెట్రోల్ రూ 97.77, డీజిల్ రూ 90.67కి చేరిందని తెలిపారు. ముడి చమురు ధరల ప్రకారం పెట్రోల్ రూ 61.60, డీజిల్ రూ56.99 మాత్రమే ఉండాలని, మిగతాది 'బీజేపీ దోపిడీ' అని విమర్శించారు. 2014-2025 మధ్య పెట్రోల్‌పై సగటున రూ 19.70, డీజిల్‌పై రూ 15.50 ఎక్సైజ్ సుంకం విధించారని, దీంతో ధరలో 25% వరకు పన్నుల రూపంలో వెళ్తోందని పేర్కొన్నారు. ఎక్సైజ్ సుంకాన్ని 21 సార్లు సవరించి 12 సార్లు పెంచారని ఆరోపించారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలు, 2015 ఢిల్లీ, 2022 యూపీ ఎన్నికల తర్వాత వెంటనే ఇంధన ధరలు పెంచారని ఉదాహరణలతో వివరించారు. 2022 మార్చి 22 నుంచి 16 రోజుల్లో 14 సార్లు ధరలు పెంచారని గుర్తు చేశారు. 2014లో రూ 412 ఉన్న డొమెస్టిక్ సిలిండర్ మార్చి 2026 నాటికి రూ 913కి పెరిగిందని, ఇది 121.6% పెరుగుదలని తెలిపారు. అంతర్జాతీయ ధర 38.5% తగ్గినా దేశంలో పెరిగిందని విమర్శించారు. మే 1, 2026 నుంచి 5 కేజీ సిలిండర్ రూ261, డొమెస్టిక్ సిలిండర్ రూ 29 పెంచారని, మూడు నెలల్లో రెండోసారి పెంపు అని మండిపడ్డారు.

ఏపీ లో చమురు ఉత్పత్తి అవుతున్నందున రాష్ట్ర ప్రజలకు సబ్సిడీ ధరలకు గ్యాస్ ఇవ్వాలని, కేంద్రంతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని కామన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ధరలు పెరగకుండా చూడాలని, తక్షణం గ్యాస్ ధరలు తగ్గించాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో భావితరాలకు మార్గదర్శకులుగా ఎదగాలి

## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, క్రైమ్ ఏసీపీ కిరణ్ కుమార్

- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ
- పదో తరగతి ప్రతిభావంతులకు ఘనంగా పురస్కారాల అందజేత










పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మన చైతన్యంతో వేసే ప్రతి అడుగు భావితరాలకు మార్గదర్శకం కావాలని, విద్యార్థులు ఉన్నత ఆశయాలతో సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు పట్టణంలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో 'ఓం శ్రీ విరాట్ విశ్వకర్మ యువజన సంఘం' ఆధ్వర్యంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి, గౌరవ అతిథిగా కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు శాలువాలు కప్పి, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

**మహోన్నత నాయకత్వ స్ఫూర్తితో..**

ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. కొన్ని సంకల్పాలు తాత్కాలిక అవసరాల నుండి పుడితే, మరికొన్ని సంకల్పాలు ఒక మహోన్నత నాయకత్వం పట్ల గుండెల్లోని అపారమైన గౌరవం, అభిమానం నుండి ఉద్భవిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే అంకితభావం, దేశభక్తిని అలవర్చుకుంటూ, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని కోరారు. ప్రతి కుటుంబం నుండి ఒక శాస్త్రవేత్త, ఒక పారిశ్రామికవేత్త, నిస్వార్థంగా సమాజ సేవ చేసే నాయకత్వ లక్షణాలు కలిగిన వారు ఎదగాలన్నదే లోకేష్ బాబు ఆకాంక్ష అని, ఆ పిలుపును అందుకుని విద్యార్థులు ముందడుగు వేయాలని ఆమె ఆకాంక్షించారు.

**విద్యార్థులతో ప్రతిజ్ఞ..**

కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ బ్రహ్మశ్రీ కమ్మరపల్లి కిరణ్ కుమార్ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులకు ప్రమాణ పత్రాలను అందజేసి, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి సమక్షంలో విద్యార్థుల చేత దేశభక్తి, సామాజిక బాధ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర కీలకమైనదని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షించారు.

**ఘనంగా ఏర్పాట్లు -- పెద్ద సంఖ్యలో హాజరు:**

ఈ పురస్కారాల ప్రదానోత్సవంలో కాణిపాకం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాజ్యలక్ష్మి, విశ్వబ్రాహ్మణ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసాచారి, యువజన సంఘం అధ్యక్షులు శేఖర్ ఆచారి, ప్రతినిధులు వెంకటేష్, ప్రవీణ్ చరన్, జగదీష్, 37వ వార్డు ఇంచార్జ్ సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ ఇంచార్జి జనార్ధన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విశ్వబ్రాహ్మణ సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా 2005 - 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**





నంద్యాల మండల పరిధిలోని చాప రేవుల గ్రామంలో ఉన్న జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ పాఠశాలలో 2005 -2006 సంవత్సరం ఉత్తీర్ణులైన పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల బ్యాచ్ 20 సంవత్సరాల పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

స్కూల్ గేట్ వద్ద పూల వర్షంతో పూర్వ విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు వేదికపైకి ఆహ్వానించి విద్యార్థులు చేసుకున్న అల్లర్లు, సేవలను గుర్తు చేస్తూ ముచ్చటైన స్మృతులను పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆడపడుచులుగా భావించిన తోటి విద్యార్థినులకు, విద్యార్థులకు తీపి జ్ఞాపిక బహుకరించారు. పూర్వ విద్యార్థులు స్కూల్ ఆవరణములో స్టేజి ఏర్పాటు చేసి ఆటపాటలతో, డ్యాన్సులతో, మిమిక్రీలతో, జోకులతో హోరెత్తించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాఠశాల జ్ఞాపకాలను పునర్జీవింపజేస్తూ, అందరినీ ఒక్కటిగా కలిపిన సందర్భంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మహిళ విద్యార్థినిలు పై రెడ్డి లలిత కుమారి, గోరంట్ల మాధవి, సుమలత, సుజాత, నాగవేణి, తులసి, లక్ష్మీదేవి, శ్రీలత, హరిత, శ్రావణి, వసంత, రాజేశ్వరి, మనోజ్ఞ, కౌసర్, విద్యార్థులు హుషన్ భాష, మహీధర్ ఆచారి, భాస్కర్, ఎల్లారెడ్డి, సురేష్, జుబేర్, సుధీర్, సుధాకర్, రవికుమార్, మణికంఠ రెడ్డి, శశి రెడ్డి, రామచంద్ర, బాలశౌరి, మనోహర్, సుధాకర్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. గెట్ టుగెదర్ కార్యక్రమంలో మహిళ విద్యార్థినిలు సుమారు 30 మంది, పురుష విద్యార్థులు సుమారు 20 మంది పాల్గొని నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం విజయవంతం చేశారని అన్నారు.

# నేటి నుండి యాప్ ద్వారా ఎరువుల పంపిణీ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 7: 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్ గాను రైతులకు ఏపిఎ ఐఎంఎస్ యాప్ ద్వారా సోమవారం నాటి నుండి ఎరువుల విక్రయాలు ప్రారంభమవుతాయని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆదివారం సాయంత్రం తెలిపారు. రైతులు మొదటిగా రైతు కేంద్రం సిబ్బంది వద్ద తమ భూమి వివరాలను సరిగా ఉన్నాయో లేవో అని చూసుకొని, ఈ సీజన్లో ఏ పంట వేయబోతున్నారో వివరాలను ముందుగానే సిబ్బందికి తెలపాలని అన్నారు. తద్వారా ఇబ్బంది రైతుల వివరాలు ధృవీకరించి జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శన ఉంచుతారని ఏవో తెలిపారు. రైతులు ఎరువులను రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేయాలన్న, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కొనుగోలు చేయాలన్న కూడా రైతు సేవ కేంద్రం సిబ్బంది జాబితాలో తమ పేరు ఉంటేనే ఎరువులు లభించే అవకాశం ఉంటుందని, రైతులందరూ స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని వ్యవసాయ సహాయకులను వెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు. రైతు సేవా కేంద్రంలో ధృవీకరణ అనంతరం రైతులు రైతు సేవా కేంద్రంలో లేదా సొసైటీలో లేదా రైతులకు నచ్చిన ప్రైవేటు దుకాణాలలో ఎరువులను కొనుగోలు చేయవచ్చునని తెలిపారు.

# పశువుల తొట్టిలో పిల్లల స్నానాలు




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 7: పశువుల తొట్టి కాస్త పిల్లల పాలిట స్విమ్మింగ్ పూల్ గా మారిపోయింది. వేసవి తాపంతో అల్లాడిపోతున్న పిల్లలు పశువుల తొట్టిలో స్నానాలు చేస్తూ సేద తీరుతున్నారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సమీపంలో సచివాలయం టు వద్ద వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకుగాను నీటి తొట్లను నిర్మించారు. పశువుల దాహార్తి సంగతి పక్కన పెడితే, పిల్లల పాలిట స్విమ్మింగ్ పూల్ గా మారిపోయింది. ప్రతిరోజు పిల్లలు ఈ తొట్టిలో స్నానాలు చేస్తూ కే రింతలు కొడుతున్నారు. మండలంలో గత మూడు రోజులు పగలు వేడి ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్నారు. సాయంత్రం సమయంలో ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తూ ఉండటంతో ప్రజలు సేద తీరుతున్నారు. ఆదివారం సాయంత్రం కూడా అరగంట పాటు బండి ఆత్మకూరులో వర్షం కురిసింది. అయినప్పటికీ రాత్రిపూట కూడా ప్రజలు ఒక్క పూతలతో అల్లాడిపోతున్నారు. ఆదివారం నాటికి రోహిణి కార్తీ సమయం పూర్తి అవ్వడంతో, సోమవారం నాడు మృగశిర కార్తి ప్రవేశిస్తున్న కారణంగా వాతావరణం చల్లబడే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

# చేతులు కలిపారు రస్తాను బాగు చేసుకున్నారు





సిరివెళ్ల పల్లె వెలుగు జూన్ 7: ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని రైతులు ఎదురుచూపులు చూడలేదు. రైతులందరూ కలిసి చేతులు కలిపారు. తమ ఆయకట్టు రస్తాను తామే బాగు చేసుకున్నారు. సిరివెళ్ల మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామ రైతుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సిరివెళ్ల మజరా గ్రామమైన కొట్టాలపల్లి గ్రామ మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటంతో గత కొన్ని సంవత్సరాలుగా తమ సమస్యను మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీనితో రైతులంతా చర్చించుకుని తమ సమస్యను తామే పరిష్కరించుకోవాలని నడుం బిగించారు. దశాబ్దాల కాలం నుండి పొలాల రస్తాలు గుంతల మయంగా మారిపోవడంతో, సీజన్లలో తమ పొలాల నుండి పండిన ధాన్యాన్ని ఇళ్లకు తెచ్చుకునే సమయంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఎరువుల బస్తాలను పొలాలకు తీసుకుని వెళ్లే సమయములో కూడా రైతులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. మజరా గ్రామం కావడంతో తమ సమస్యలను అధికారుల ముందు చెప్పుకున్నప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. కొట్టాలపల్లి పొలిమేర పరిధిలో ఉన్నటువంటి రెవెన్యూ సర్వే నంబర్లు గల భూమిపై ఇతర గ్రామాల పెత్తనం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. తమ గ్రామంలో సెంటు సాగు భూమి లేని వారు నివసించేందుకు సొంత స్థలం లేని పేదలు ఉన్నారని తమ గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఒక వెంబడి ముళ్ళ పొదలు, పెద్ద వృక్షాలు తొలగిస్తే సాగు చేసుకునేందుకు అర్హులైన పేదలు ఉన్నారని, పేర్కొంటున్నారు. కొట్టాలపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ గా డిమాండ్ చేస్తున్న మరో మధిర గ్రామంలో కలపవద్దని అధికారులకు అర్జీలు ఇచ్చిన గ్రామస్తులు, తమ గ్రామంలోని ప్రభుత్వ రెవెన్యూ భూములపై పెత్తనం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ఆరంభ దశలో ఉన్న కారణంగా, గుంతల మయంగా ఉన్న వంక రస్తాను ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి చదును చేసుకుంటూ, తామే బాగు చేసుకుని అత్యధిక వ్యయాన్ని భరిస్తున్నామని రైతులు సారెడ్డి నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, సారెడ్డి సుధాకర్ రెడ్డి, సాయి రెడ్డి రంగారెడ్డి తో పాటు పలువురు రైతులు పేర్కొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



మహానంది, పల్లె వెలుగు యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మహానంది తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యోగా, ప్రాణాయామాలు, ధ్యాన ప్రక్రియల ఆసనాలు ప్రదర్శించారు.వారు మాట్లాడుతూ.. యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతోపాటు ప్రశాంత జీవన శైలి సొంతమవుతుందన్నారు.ప్రతిఒక్కరూ ఆనందంగా, ఆరో గ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. శారీరిక శ్రమ,ఆటలతో పాటు యోగాను కూడా జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# కుందులో చేపల వేట ప్రాణాలతో చెలగాటమే

## -సెలవులు వస్తే చేపల వేటకే





దొర్నిపాడు జూన్ 7 పల్లె వెలుగు న్యూస్ కుందూలో చేపల వేట అంటే ప్రాణాలతో చెలగాటమేనని చేపలు వేటాడి పట్టివిక్రయించే బెస్త జాతి కుటుంబాలవారు అంటున్నారు బెస్త విద్యార్థులకు బడులకు సెలవులు వస్తే చేపల వేటకు వెళ్తారు, మండలంలోని కిష్టిపాడు సమీపంలో గల కుందునదిలో కిష్టిపాడు, కంపమల్ల, గుల్లగుర్తి హరివరం ,పొట్టిపాడు, గ్రామాలకు చెందిన బెస్తలకు ఎండాకాలంలో చేపలు వేటే జీవనాధారం ఆదివారం పల్లె వెలుగు విలేకరితో గుర్రప్ప ,వెంకట పుల్లయ్యలు మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి కుందులో ఉన్న మడుగులలో దిగి ఏటికి వచ్చే నీటికి ఎదురీదుతూ కష్టపడి చేపలు పట్టి అమ్ముకుంటున్నామని అంటున్నారు, ఇన్ని కష్టాల ను ఎదుర్కొంటూ పట్టుకున్న చేపలను కేవలం వన్ 100,150 అడుగుతూ ప్రజలు కొంటారన్నారు, కష్టపడి ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంత కష్టపడినా ఒక్కొక్క రోజు ఒక చేప కూడా పడదు అలాంటి సందర్భాలు కూడా కలవన్నారు చేపలమార్కెట్కు తీసుకొని పోయిన అక్కడ కూడా గిట్టుబాటు ధర లభించదు కనీసం చార్జీలకు కూడా రావంటున్నారు, వారు పల్లె ప్రజలకే వారు ఇచ్చిన కాడికి తీసుకొని అమ్ముకొని జీవనాలు సాగిస్తున్నామన్నారు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని మా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు,మాపిల్లలు నాగచైతన్య ,హేమంతు జస్వంత్ సెలవులు వస్తే మా వెంటే చేపలకు వస్తుంటారుఅన్నారు

# ఎన్నికల్లో విజయమే లక్ష్యం



మహానంది, పల్లె వెలుగు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూనిట్ ఇన్చార్జులు, నాయకులు,బూత్ కన్వీనర్లు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానందిలోని తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సర్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు ఐక్యమత్యంతో ఉండి చురుకుదనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో నూరుశాతం స్థానాల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఉల్లి మధు, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, భాష్యం రాముడు గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జులు,బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా ష్ట్రజూం://వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# కాటమరాజు సంస్కృతిని పరిరక్షిస్తాం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 7 : వెలుగోడు



మండలం ముద్ద కందాల గ్రామంలో వెలసిన కాటమరాజు విగ్రహాన్ని వెలుగోడు రిజర్వాయర్ మద్రాసు కాల్వ ఒడ్డున గల కాటమరాజు విగ్రహాలను కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి కార్యదర్శి నాగన్న యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకుడు రఘు రాముడు యాదవ్ గోపాల్ యాదవ్ ఆదినారాయణ యాదవ్ రమేష్ యాదవ్ ఆదివారం సందర్శించారు. వెలుగోడు రిజర్వాయర్ సమీపంలో కాటమరాజు విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నాగన్న మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్ ముల్క ప్రాంతంలో ఉన్న కాటమరాజు విగ్రహాన్ని తెలుగంగ అధికారులు రిజర్వాయర్ నిర్మాణ సమయంలో తీసుకువచ్చి మద్రాస్ కాలువ ఒడ్డున నిలబెట్టారని పేర్కొన్నారు. అప్పటినుండి వెలుగోడు కు చెందిన తలారి రాజ లింగయ్య యాదవ్ అరుగును నిర్మించి అరుగుపైన కాటమరాజు విగ్రహాన్ని ప్రదర్శించడం జరిగిందని అప్పటినుంచి గ్రామస్తులు పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ విగ్రహానికి దేవాలయం లాగా నిర్మాణం చేపట్టడానికి అందరి సహకారం కోరుకుంటామని పేర్కొన్నారు. కాటమరాజు ఈ ప్రాంతంలో పరిపాలన చేసే సమయంలో పశువులు మేపడం కోసం ఈ ప్రాంతమంతా పర్యటించారని ఆ సమయంలోనే కాటమరాజు విగ్రహాలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాటంరాజు విగ్రహాలను దేవాలయాలను ఈ సమితి సభ్యులు సందర్శించి సంస్కృతిని చరిత్రను పరిరక్షించడం జరుగుతుందని అన్నారు. గుంతకందాల గ్రామంలో కాటమయ్య వనంలో ఏకశిలా రాతిపై కాటమయ్య విగ్రహాన్ని చెక్కడం జరిగిందని, గతంలో పూజలు అందుకున్న ఈ కాటమరాజు విగ్రహం కాకరమైన శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. తిరిగి దానిని పునరుద్ధరించి పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నాగేశ్వరరావు చిన్న రాయుడు ఎల్లయ్య గుంతకందాలకు చెందిన యాదవ సంఘం నాయకులు సుబ్బరాయుడు,మాధవ స్వామి, నడిపి సోమన్న,పెద్ద సోమన్న గురుస్వామి,రాజేష్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి

ఆదోని (పల్లె వెలుగు): డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు



రాఘవేంద్ర రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు డివైఎఫ్ఐ ఆదోని మండల కమిటీ సమావేశం మండల నాయకులు శ్రీకృష్ణ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేయాలని,సంబరాలు చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వం గొప్పతనం గురించి చెప్పాలని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నారని అన్నారు. మరి ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ పరిస్థితి ఏమైందని దాని గురించి మాట్లాడకుండా మౌనం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంటామని మాయమాటలు చెప్పారని. లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి అదిగో ఉద్యోగం ఇదిగో ఉద్యోగం అంటూ నిరుద్యోగులను మోసం చేయడం తప్ప ఒక్క పరిశ్రమ కూడా పెట్టిన పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పడం ఆపి నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయడానికి డివైఎఫ్ఐ పూనుకుంటుందని హెచ్చరించారు.

సమావేశంలో మండల కార్యదర్శి వీరేష్ మండల నాయకులు చిరంజీవి, ఉసేని, గర్జప్ప, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ పై అవగాహన కార్యక్రమం.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని నియోజకవర్గంలో





స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా యువ నాయకులు సిద్ధార్థ నాయుడు క్లస్టర్లు, యూనిట్ సభ్యులకు వివరిస్తున్నారు. ఈ నెల 14వ తేదీ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ కార్యక్రమంపై పార్టీ నాయకులు, క్లస్టర్ సభ్యులు, యూనిట్ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆదోని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి స్పెషల్ రివిజన్ పై వివరించారు తెలిపారు. ప్రతి గ్రామం, వార్డులో అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని నాయకులు సూచించారు. స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దే అవకాశం ఉంటుందని, మరణించిన వారి పేర్లు తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు చోట్ల ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటారని వివరించారు.అలాగే క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మరో రెండు మూడు రోజుల్లో పి ఎల్ ఎ లకు కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ఎలాంటి అపోహలు లేదా భయాలు అవసరం లేదని, ప్రజల ఓటు హక్కులను పరిరక్షించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన పారదర్శక ప్రక్రియ ఇదని నాయకులు కు వివరించారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డైరెక్టర్లు, అనుబంధం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువు కు సన్మానం






ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7 పల్లె వెలుగు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్బు కార్యాలయం నందు రోటరీ ఫౌండేషన్ డిస్టిక్ గ్రాంట్ ద్వారా, దాదాపు 40 వేలు విలువ గల ఐదు కుట్టుమిషన్లను పట్టణానికి చెందిన నిరుపేద మహిళలైన సుధారాణి, చౌడేశ్వరి, శివలక్ష్మి, సరస్వతి,ఫాతిమా బేగం, లకు ఉచితంగా అందజేశారు, మహిళల ఆర్థిక పురోగతి దృష్టిలో ఉంచుకొని కుటుంబ పోషణలో భాగస్వాములై చేయూతనందించే దిశగా వి నియోగించుకుంటారన్న సదుద్దేశంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కుట్టు మిషన్లను సోదరీమణులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా క్లబ్బు సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలేపల్లె. సత్యనారాయణ, సెక్రటరీ బైసాని రవి ప్రకాష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ , విశ్రాంతి ప్రిన్సిపాల్, శంకర్ రెడ్డి, బ్యాంకుబాలిరెడ్డి డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం, బ్యాంకు సుబ్బారెడ్డి, మాటీవీ ప్రసాద్, శబరిష్ సత్యం, మల్లేశ్వర్ రెడ్డి, లాయర్ సుబ్బారెడ్డి, చంద్ర సేన, రత్నరాజు , ఇన్నర్ విల్ ప్రెసిడెంట్ కవిత, సెక్రటరీ బైసాని ఉమామహేశ్వరి, గీత, సుబ్బలక్ష్మమ్మ, లావణ్య, అనసూయ, రమాబాయి, అనురాగ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుగారైన విశ్రాంతి ప్రిన్సిపాల్ రోటరీ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డిని శాలవతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విన్నర్ వీల్ క్లబ్ మహిళా సభ్యులు పూలమాలలు శాలువతో సన్మానించారు. తనను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులందరినీ కృతజ్ఞతలు తెలిపారు.

# 4 వ జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఆంధ్రప్రదేశ్ కర్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4 వ జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో దేశంలోని 15 రాష్ట్రాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు, 50 మంది అధికారులు (అఫీషియల్స్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కుమారులు, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి , న్యాయవాది వెదురుల రామచంద్రరావు , బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు మరియు క్రీడాభారతి రాష్ట్ర సహ కార్యదర్శి సురేంద్ర రెడ్డి , రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల యాజమాన్యం తరఫున జి. ప్రగతి , కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యాక్టింగ్ ప్రెసిడెంట్ రహీం , కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ మహమ్మద్ అకీబ్ , ఆంధ్రప్రదేశ్ కర్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ , క్రీడాభారతి నంద్యాల జిల్లా జనరల్ సెక్రటరీ నిమ్మకాయల సుధాకర్ , జిల్లా కర్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సుశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

*కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి 4 వ జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరేడ్‌ను స్వీకరించి, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. పోటీల ప్రారంభానికి గుర్తుగా కర్లింగ్ ఆటను ఆడుతూ క్రీడలను అధికారికంగా ప్రారంభించారు.*

ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఒకే వేదికపై పోటీపడటం









భారతదేశ వైవిధ్యంలో ఏకత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. నంద్యాల వేదికగా జాతీయ స్థాయి ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం సంతోషకరమని, ఈ పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. భవిష్యత్తులో కూడా క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పై ప్రసంగాన్ని వారు హిందీలో తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం మరియు జాతీయ సమైక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు క్రీడల ద్వారా లభిస్తాయని పేర్కొన్నారు. కర్లింగ్ వంటి వినూత్న క్రీడలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ క్రీడా రంగంలో మరింత గుర్తింపు పొందుతుందని అన్నారు.

కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యాక్టింగ్ ప్రెసిడెంట్ రహీం మరియు సెక్రటరీ మహమ్మద్ అకీబ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కర్లింగ్ క్రీడ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న ఈ జాతీయ ఛాంపియన్‌షిప్ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు.

రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల యాజమాన్యం తరఫున డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, యువత సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కర్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ మరియు జిల్లా కర్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సుశాంత్ పోటీల నిర్వహణకు సహకరించిన అతిథులు, క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, క్రీడాభిమానులు , విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను నంద్యాలలో విజయవంతంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కర్లింగ్ అసోసియేషన్, రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల యాజమాన్యం మరియు నిర్వాహక బృందాన్ని ముఖ్య అతిథులు అభినందించారు. క్రీడల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

అదేవిధంగా, రేపు అనగా 08 జూన్ 2026 సోమవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, క్రీడాభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# ఆదోని పట్టణ కురువ సంఘం అధ్యక్షుడిగా రాఘవేంద్ర,

# మండల అధ్యక్షుడిగా చాగి మల్లికార్జున రెడ్డి.

- కురుబ కురుమల ఆత్మీయ సమ్మేళనం.
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కురువ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.






ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీలు వేయడం జరిగింది.జన సాగరంతో కురుబల ఐక్యతను చాటిన కురుబ సోదరులు-రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కర్నూలు జిల్లా కురువ సంఘ అధ్యక్షులు కురువ మల్లికార్జున ఆధ్వర్యంలో ఆదోని బీరప్ప దేవస్థానం నందు నూతనంగా మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురువ కురుమ సంఘ అధ్యక్షులు మల్లికార్జున పాల్గొన్నారు, ఆదోని నియోజకవర్గం లో ఆదోని మండలం, పెద్ద కడుబూరు మండలం, ఆస్పరి, మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, అధ్యక్షులను మరియు ప్రధాన కార్యదర్శులను కురుబ కులం అభివృద్ధి కోసం మరియు కురుబ ఉన్నతి కోసం యువకులను ఎన్నుకోవడం జరిగింది, ఇందులో ఆదోని నియోజకవర్గం అధ్యక్షులుగా కురువ రాఘవేంద్ర ఆదోని మండల అధ్యక్షులుగా చాగి మల్లికార్జున రెడ్డి పెద్దకడబూరు మండల అధ్యక్షులుగా యు రామలింగ మరియు ఆస్పరి మండల అధ్యక్షులుగా బత్తిని జీవన్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది, వీళ్ళకి కురుబ సంఘ గ్రామ కమిటీల బాధ్యత అప్పగించినారు, దీనికి నలుగురు అధ్యక్షులు సానుకూలంగా స్పందించారు, తర్వాత కుల పెద్దలు మాట్లాడుతూ కుల అభివృద్ధి కోసం సలహా సూచనలు ఇచ్చినారు, చివరిగా రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ కురుబల అభివృద్ధి కోసం కురుబల ఉన్నతి కోసం కురుబల హక్కుల కోసం దాదాపు 30 సంవత్సరం నుంచి పోరాడుతూనే ఉన్నాము,

ఇప్పుడిప్పుడే మన కురుబలను ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు గుర్తిస్తున్నాయి, కురుబలు ఏకతాటిగా ఒక్కటిగా కలిసికట్టుగా నడుచుకుందామని కురుబ సోదరులకు తెలియజేశారు, పోయిన ఐదు సంవత్సరం నుంచి కర్నూలు జిల్లాలో కురుబలు ఉన్నాము మాకు రాజకీయంగా ఎదగడానికి ఎమ్మెల్యే గాని ఎంపీ గాని టికెట్ ఇస్తే గెలిచి ఆ పార్టీకి బహుమతిగా ఇస్తామని ఎన్నోసార్లు కార్యక్రమాలు జరుపుకున్నాం, మా అదృష్టం కర్నూలు జిల్లా ఎంపీగా కురుబ సోదరుడు బస్తిపార్టీ నాగరాజు ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించి మన సత్తా ఏంటో చూపించాము, రాబోయే రోజుల్లో ఇలాగే మనం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని సభాముఖంగా తెలిపినారు, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే టికెట్లు కూడా సాధించుకొని రాజకీయపరంగా ఎదగాలని కురుబ సోదరులను కోరినారు, కురుబల అంటే ప్రతి ఒక్క కులం మాకు సపోర్టుగా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు, ఈ కమిటీ కార్యక్రమానికి ఆదోని డివిజన్ కురుబ కులస్తులు బత్తిని వెంకటరాముదు, జిల్లా ఉపాధ్యక్షుడు బి పి నాగరాజు, నాగరాజుగౌడ్, బత్తిని కుబేర్నాథ్, కోటిగి సంతోష్, కౌతాళం వీరేష్ ఎక్స్ ఎంపీపీ రఘురాం, ఎల్లార్తి దర్గన్న, కర్నూల్ మహేంద్ర, తిరుపతి శ్రీనివాసులు, అనంతపురం రాజగోపాల్, మరియు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు వచ్చిన కురుబ పెద్దలు సోదరులు యువకులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# రెండవసారి ఆదోని కురువ సంఘం మండల అధ్యక్షులుగా చాగి మల్లికార్జున రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణం నందు కురువ కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ భీరలింగేశ్వర దేవస్థాన కళ్యాణమండపం నందు ఆదోని మండలం ఆయా గ్రామాల నుంచి, మరియు పట్టణం నలుమూలల నుంచి వచ్చినటువంటి కురువ కులస్తుల, సమక్షంలో, రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్ కే.మల్లికార్జున రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యుల సమక్షంలో రెండోసారి ఆదోని కురువ సంఘం మండల అధ్యక్షులుగా చాగి.కురవ మల్లికార్జున రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదానంతరం రాష్ట్ర అధ్యక్షులు, పూర్వ కార్పొరేషన్ చైర్ పర్సన్, నియామక పత్రాన్ని అందజేస్తూ రెండోసారి మండల అధ్యక్షులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. నన్ను రెండోసారి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి అలానే జిల్లా కార్యవర్గానికి ముఖ్యంగా కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప కృతజ్ఞతలు తెలుపుడం జరిగింది. ఈ కుల సంఘాల్లో పదవులు అలంకారం కాదని సమాజానికి తన వంతు సేవ చేసే భాగ్యమని చాగి మలికార్జునరెడ్డి అన్నారు. నాపై నమ్మకం ఉంచి రెండోసారి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం. ఎంపీడీవో నూర్జహాన్ బేగం





ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7 పల్లెవెలుగు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఎంపీడీవో నూర్జహాన్ బేగం తెలిపారు. ఆదివారం మండల పరిషత్ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో2026 యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యోగా గురువు ఉపాధ్యాయులు వెంకటాద్రి యోగ యొక్క ప్రాముఖ్యతలు మరియు ఆసనములు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభా వివేకవతి మండల స్థాయి అధికారులు , పంచాయతీ అభివృద్ధి అధికారులు స్వర్ణ గ్రామ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## నిఖా (వివాహ) కార్యక్రమానికి,

### ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 7 ఎమ్మిగనూరు పట్టణంలో స్వర్గీయ బీ.వీ. మోహన్ రెడ్డి ప్రియ శిష్యుడు, ఆంధ్రభూమి దినపత్రికలో సుదీర్ఘకాలం రిపోర్టర్‌గా సేవలందించిన స్వర్గీయ కె.ఎం.డి. గౌస్ కుమార్తె, సూర్య దినపత్రిక రిపోర్టర్ శ్రీ కె.ఎం.డి. జిలానీ భాష సోదరి నిఖా వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందమయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి తన అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు, పాత్రికేయ మిత్రులు, పార్టీ నాయకులు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీపీ టి. నసురుద్దిన్ మనవారు, షైక్ అక్బర్ కుమార్తె వివాహ వేడుక



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 7 సందర్భానికి ముఖ్య అతిథిగా బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి సంతోషకరమైన దాంపత్య జీవితానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి రాష్ట్ర సాంస్కృతిక విభాగ సంయుక్త కార్యదర్శి కాశిరెడ్డి , ఎమ్మిగనూరు పట్టణ మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు వాల్మీకి దొరుబాబు నాయుడు , మైనార్టీ విభాగ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ , పట్టణ ప్రధాన కార్యదర్శులు కరే రాము , గుడికల్ అల్తాఫ్ 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి , కడివేళ్ల పాపన్న , గంజాహల్లి నరసింహ ఆచారి నెరుడుప్పల ఊసేనప్ప తదితరులు ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.బి ఈ సందర్భంగా నూతన దంపతుల జీవితంలో సుఖశాంతులు, ఐక్యత, ఆనందం నిండాలని హృదయపూర్వకంగా అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చొల్లంగిపేట గురుకుల పాఠశాల యధావిధిగా కొనసాగించాలని ప్రజా సంఘాల డిమాండ్




తాళ్ళరేవు,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం చొల్లంగిపేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాల వద్ద ఆదివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విధానాల పేరుతో ఐఐటీ, నీట్ అకాడమీలను ఏర్పాటు చేస్తూ పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వ వైఖరిని మార్చుకోకపోతే రాజకీయాలకు అతీతంగా దళిత, ప్రజా సంఘాలతో కలిసి ఉధృతమైన ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. పాఠశాలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు యడ్ల కుటుంబరావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, కాశి లక్ష్మణస్వామి, జక్కల ప్రసాద్ బాబు, కన్నీడి వెంకటరామణ, విప్పర్తి శ్రీనివాసరావు, ఆర్. మూర్తి, పెట్ల సూర్యనారాయణ రాజు, దడాల జగదీశ్వరరావు, దడాల రామకృష్ణ, వళ్ళు రాజబాబు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కేజీ బేసిన్ గ్యాస్ వాటాపై వామపక్షాల 9న, రాష్ట్రవ్యాప్త నిరసనలు





కాకినాడ,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- కేజీ బేసిన్ నుంచి వెలువడే గ్యాస్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 50 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు ఆందోళన బాట పట్టాయి. తాళ్ళరేవు మండలం గాడిమొగలోని రిలయన్స్ ప్లాంట్ వద్ద ఆదివారం నిరసన చేపట్టిన అనంతరం నాయకులు మాట్లాడుతూ రిలయన్స్ కంపెనీ చేస్తున్న దోపిడీని అరికట్టాలని, రాష్ట్రానికి దక్కాల్సిన సహజ వనరులపై హక్కును కాపాడుకోవాలని స్పష్టం చేశారు. 12వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్రానికి రావలసిన వాటాను సాధించేందుకు ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు జాస్తి కిషోర్ బాబు, నాయకులు రామకృష్ణ, ఎ. వి. నాగేశ్వరరావు, ఏ. సూర్యనారాయణ, జె. వెంకటేశ్వర్లు, జె. పాండవులు, కరణం ప్రసాదరావు, తోకల ప్రసాద్, దువ్వా శేషబాబ్జి, పి. రాజశేఖర్, కె.ఎస్. శ్రీనివాస్, జి. బేబీరాణి, టేకుమూడి ఈశ్వరరావు, వి. రాజబాబు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కారెం వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, బలరాం, ప్రసాద్, ఏ. భవాని తదితరులు పాల్గొన్నారు

# జగ్గంపేటలో వెంకటేశ్వర క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- కాకినాడ జిల్లా జగ్గంపేటలో నూతనంగా



ఏర్పాటు చేసిన వెంకటేశ్వర క్లినిక్‌ను స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ పక్కన, కెంగం రమణ భవనంలో ఏర్పాటు చేసిన ఈ క్లినిక్‌ను ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రజలకు అంకితం చేశారు. పాటంశెట్టి విశ్వనాథం, కొండయమ్మ దంపతుల కుమారుడు డాక్టర్ పాటంశెట్టి చంద్రశేఖర్ ఈ క్లినిక్‌ను నెలకొల్పారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ థైరాయిడ్, షుగర్, రక్తపోటు, జ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు, గుండె సమస్యలు వంటి పలు ఆరోగ్య సమస్యలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ క్లినిక్ సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రొఫెసర్ బుర్రి రాంబాబు, కెంగం రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు కోరుకొండ సత్యనారాయణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అడపా వెంకటలక్ష్మి అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, కొత్త బైరవకృష్ణ, కుంచే తాతాజీ, అడబాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం. 1,01,116.

శ్రీశైలం:పల్లె వెలుగు పెద్ది రవీంద్ర, ఏలూరు వారు ఆదివారం రోజు అన్నప్రసాద వితరణ



పథకానికి విరాళం రూ.1,01,116.లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్న కుఅందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# పిల్లంక సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ పునఃప్రతిష్టకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం



జగ్గంపేట,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- తాళ్ళరేవు మండలం పిల్లంక గ్రామంలోని పుష్కర ఘాట్ వద్ద భక్తులు పునర్నిర్మించిన వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం ఈనెల 17 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి హాజరుకావలసిందిగా కోరుతూ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ విగ్రహాల సేకరణలో టిటిడి నుంచి తలెత్తిన ఇబ్బందులను జ్యోతుల నెహ్రూ తనవంతు చొరవతో వెంటనే పరిష్కరించి, విగ్రహాలు సకాలంలో అందేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు సాలువతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల సొంత ఖర్చుతో చేపట్టిన ఈ ఆలయ పునర్నిర్మాణ ప్రక్రియలో జ్యోతుల నెహ్రూ చూపిన చొరవను కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేలూరి వెంకట కామేశ్వర శర్మ, కాశిబాబు, తోలేటి శ్రీనివాస్, సాగి వెంకట సీతారామరాజు, కనుమూరి వెంకటేశ్వర్ రాజు, పెంకే అర్జున్ రావు, రాజపూడి శివార్చకులు బదరీ నామూర్తి తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభావంతులైన విద్యార్థులకు రాజమండ్రి విశ్వబ్రాహ్మణ సంఘం పురస్కారాలు



రాజమండ్రి,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు రాజమండ్రి అర్బన్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అభినందన పురస్కారాలను అందజేశారు. ఆదివారం స్థానిక గౌరీ విలాస్ విశ్వబ్రాహ్మణ సత్రంలో సంఘ అధ్యక్షులు లక్కోజు వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి అములోజు శివప్రసాద్ సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 600కు 592 మార్కులు సాధించిన పొన్నాడ సత్య శిరీషతో పాటు మొత్తం 16 మంది విద్యార్థులకు నగదు, జ్ఞాపికలతో పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ రామోజు కామాచారి హాజరయ్యారు. సంఘ గౌరవ అధ్యక్షులు, కిమ్స్ సిఈఒ డాక్టర్ నామగిరి రామరాజు, దుద్దుపూడి చినవరహాలు, అనుపోజు వెంకటరమణ మూర్తి, కోసూరి గోపాలరత్నం, కాకినాడ వెంకటేశ్వరరావు, యర్రగొండ సూరిబాబు, చేబోలు లీలా హరినాథ శాస్త్రి, కానూరి వెంకటరావు, తాళాబత్తుల నాగ శివశంకర్, అంబవరపు గంగాధరం, కాగితపు శ్రీనివాసు, దుద్దుపూడి నాగ వెంకట ఆదినారాయణ, చెల్లూరి రత్నకుమార్, గోర్స వెంకటరమణ, మల్లెడ త్రినాధరావు, అండలూరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా శాలివాహన సంక్షేమ సంఘ అధ్యక్షునిగా పుల్లేటికుర్తి రత్నం ఎన్నిక

అంబాజీపేట, పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- డాక్టర్ బీఆర్ అంబేద్కర్



కోనసీమ జిల్లా శాలివాహన సంక్షేమ సంఘ అధ్యక్షునిగా పుల్లేటికుర్తి రత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాచవరంలోని కుమ్మరి శాలివాహన సంఘ భవనంలో మాజీ అధ్యక్షుడు మానేపల్లి వీరబ్రహ్మం అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని రత్నం పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ర్యాలి శ్రీనివాస్ వడయార్, ప్రధాన కార్యదర్శిగా ఆదుర్తి నారాయణమూర్తి, సంఘ సలహాదారుగా దొడ్డిపట్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షునిగా త్రిమూర్తులు, ఉపాధ్యక్షునిగా అంబటి వెంకట సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శిగా తాడినాటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే నియోజకవర్గ ఇన్చార్జిలుగా పి.గన్నవరం నుంచి తాడినాటి రామకృష్ణ, అమలాపురం నుంచి ఏడిద రమేష్, రాజోలు నుంచి పుల్లేటికుర్తి శివాజి, కొత్తపేట నుంచి దేవగుప్తాపు నాగేంద్ర, ముమ్మిడివరం నుంచి దొడ్డిపట్ల శ్రీరామచంద్రమూర్తి, ట్రెజరర్‌గా సఖినేటిపల్లి పెద్దిరాజులు బాధ్యతలు చేపట్టారు. యూత్ విభాగం అధ్యక్షునిగా పాలకొల్లు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఆదుర్తి ఆదిత్య, ప్రచార కార్యదర్శిగా పేరూరు సూరిబాబు ఎన్నికయ్యారు. నూతన కమిటీని సంఘ పెద్దలు అభినందించారు

# ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ జాబితాలో జగ్గన్నతోట ప్రభల తీర్థం




అంబాజీపేట,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- వందల ఏళ్ల చరిత్ర కలిగిన అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలోని జగ్గన్నతోట ఏకాదశరుద్రుల ప్రభల తీర్థం, అంతర్జాతీయ గుర్తింపు పొందింది. యునెస్కో పరిగణనలోకి తీసుకునే ప్రతిష్టాత్మకమైన ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ (అమూర్త సాంస్కృతిక వారసత్వం) జాబితాలో ఈ తీర్థం స్థానం దక్కించుకుంది. తరతరాలుగా వస్తున్న మన సాంప్రదాయాలకు, ఆచారాలకు దక్కిన ఈ గౌరవం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారులు, న్యూఢిల్లీలోని సంగీత నాటక అకాడమీ అధికారులకు గంగలకుర్రు అగ్రహారం శివకేశవ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనత సాధించడానికి సిఫార్సు లేఖలు అందించిన వారికి, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. మన సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం ద్వారా ఈ ప్రభల తీర్థం ఖ్యాతి మరింతగా విస్తరించనుంది

# ఘనంగా టిడిపి కో కన్వీనర్ దాసరి వీర వెంకటసత్యనారాయణ జన్మదిన వేడుకలు



అంబాజీపేట,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ మరియు పి.గన్నవరం నియోజకవర్గం టిడిపి కో కన్వీనర్ దాసరి వీర వెంకటసత్యనారాయణ జన్మదిన వేడుకలను ఆదివారం పెదపూడి గ్రామంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి వీర వెంకటసత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గుడాల ఫణి, ప్రధాన కార్యదర్శి రవణం రాము, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు తిరుమనాదం వీర హనుమంతురావు, మండల టిడిపి కార్యదర్శి గుంటూరి మురళి కృష్ణంరాజు, పుల్లేటికుర్రు సొసైటీ సభ్యులు పెచ్చెట్టి హరిబాబు, నాయకులు చిక్కం పల్లంరాజు, చిక్కం యేసు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 9న దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలి

రాజమండ్రి,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, పన్నుల భారాలు, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త నిరసనల్లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి బి.వి.ఎన్. పూర్ణిమ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం దివాన్ చెరువు పంచాయతీ పారిశుధ్య కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల సామాన్య కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పనివిధానాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించి, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఈ నెల 9న ఉదయం 10 గంటలకు రాజమండ్రి శ్యామల సెంటర్ వద్ద నిర్వహించే నిరసనలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గణపతి, నాయకులు సతీష్, విజయ్, మంగ, గౌరి, నాగరాజు, సందీప్, త్రిమూర్తులు, పద్మ, రమేష్, రాజు, సత్యవతి, జ్యోతి, బాబురావు, స్వామి, ధర్మేంద్ర, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# యోగాతో ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం.

**ప్రతి ఇంటా యోగా.. ప్రతి మనిషికి ఆరోగ్యం - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

- **నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర - 2026.**
- **ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.**











పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. "యోగాంధ్ర–2026" ద్వారా ప్రతి ఒక్కరిలో యోగా పట్ల అవగాహన పెంచి, ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగాంధ్ర--2026 కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు నిర్వహించిన యోగా ప్రదర్శనలను పరిశీలించి, విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలతో కలిసి యోగా సాధనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర–2026 కార్యక్రమం జూన్ 7 నుంచి జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు 14 రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే జీవన విధానమని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం, సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆయుర్దాయాన్ని కూడా పెంచుకోవచ్చని చెప్పారు. యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరిగి, వ్యక్తిలో ఉల్లాసం, ఉత్సాహం, కార్యదీక్ష మెరుగుపడతాయని వివరించారు.

పాఠశాల విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాంధ్ర–2026 కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు యోగాంధ్ర పోర్టల్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు జిల్లాలోని ప్రతి మండలంలో యోగా శిక్షణ అందిస్తారని తెలిపారు. ఒక్కో ట్రైనర్ సుమారు 50 మందికి 14 రోజులపాటు యోగా సాధనపై శిక్షణ ఇవ్వనున్నారని చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

యోగాంధ్ర–2026 కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్న యోగా గురువులు, మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆయుష్ డాక్టర్, డీఎస్‌డీఓ, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత మరియు తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కులాల కతీతంగా శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం సేవలు

**నూతన మంచినీటి ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించిన శెట్టి విజయ్ కుమార్**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7 పల్లె వెలుగు

కర్నూలు రోపవారి సహకారంతో అహోబిలం బలిజ అన్న సత్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. కులమతాలకతీతంగా అన్ని రకాల సేవలు అందించడమే లక్ష్యమని శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగల,అన్నదాన సత్రం అధ్యక్షులు, సమాజ సేవకులు ప్రముఖ పారిశ్రామికవేత్త, శెట్టి విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగల అన్నదాన సత్రం లో అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు లు రోప ఆధ్వర్యంలో నూతన ఆర్వో ప్లాంట్ ను టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు, రోప సంస్థ అధ్యక్షులు చింతల రామకృష్ణ, సంస్థ కన్వీనర్ కోనేటి చంద్రబాబు, కోనేటి వెంకటేశ్వర్లు, రోప కర్నూలు కమిటీ సభ్యులు, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు సీనియర్ న్యాయవాది జనసేన నాయకులు పత్తి సుబ్బరామిరెడ్డి, ఆళ్లగడ్డ జనసేన తాలూకా సమన్వయకర్త మైలేరి మల్లయ్య నూతన మంచినీటి ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. త్వరలో బలిజ కళ్యాణమండపం పూర్తి చేసి బలిజలకే కాకుండా అన్నీ వర్గాల పేద కుటుంబాలకు కూడా అందుబాటులోకి తీసుకొస్తామని సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రోపా

కోశాధికారి అంచ పెద్ద స్వామి, సభ్యులు మలిశెట్టి దివాకర్ రావు, పసుపులేటి జనార్ధన్, బుర్రా చంద్రమోహన్, లక్ష్మి నారాయణ, వీరేష్, ఎస్ చంద్రమోహన్, టిడిపి నేత గూడూరు సంజీవ రాయుడు, ఆలమూరు చెరువు ప్రెసిడెంట్ పత్తి బ్రహ్మయ్య, సత్రం మేనేజర్ పత్తి కృష్ణయ్య, నీలి రామారావు, శ్రీపతి ప్రసాద్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, పేరూరు శ్రీనివాసులు, దేవా ఆంజనేయులు, రాటాల శ్రీనివాసులు, రాటాల ప్రసాద్, ఆవుల జగదీష్, పేరూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి, సిపిఐ ఎంఎల్ డిమాండ్



సీతానగరం,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- మండలంలోని ప్రభుత్వ మిగులు భూములను వెంటనే పేదలకు, దళితులకు, గిరిజనులకు పంపిణీ చేయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం పేదలకు వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అలంకూరులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, పలివెల వీరబాబు అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి లంకూరు గ్రామం నుండి సీతానగరం మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ మిగులు భూములు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతించి భూములను పేదలకు పంపిణీ చేస్తామని, త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ సిపిఐ ఎంఎల్ పార్టీ అధ్యక్షుడు పలివెల లోకేష్, కార్యదర్శి కండెల్లి ఏసుబాబు, మహిళా జిల్లా అధ్యక్షురాలు కురుకూరి కృపమ్మ, మండల మహిళా ప్రెసిడెంట్ తవిటికి సునీత, జిల్లా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, మండల అధ్యక్షుడు నందమూరి చిట్టి స్వామి, డొల్ల పాపారావు, మండల కమిటీ సభ్యుడు వరదా దుర్గాప్రసాద్, సిద్దే నాగరాజు, వేటూరి నానాజీ, వేటూరి పార్వతి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మొక్కల పంపిణీకి నర్సరీ ప్రారంభించిన రాజా గ్రీన్ యోగా చారిటబుల్ ట్రస్ట్

**వేలాదిగా చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల పరిధిలోని మర్రిపల్లె సమీపంలో ఉన్న గోడౌన్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు రైతన్నలకు ఉచితంగా పండ్ల మొక్కలు,పూల మొక్కలు అందజేయాలనే లక్ష్యంతో రాజా గ్రీన్ యోగ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు యోగా గురువు ధ్యానం ఆధ్యాత్మిక టీచర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి లు మొక్కలనర్సరీని ఆదివారం నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల కో కన్వీనర్ పత్తి పాపిరెడ్డి, ఆర్ కృష్ణాపురం మాజీ సర్పంచ్ గోపిరెడ్డి వెంకట శివారెడ్డి, రఘునాథ్ రెడ్డిలు హాజరై రైతు సోదరులకు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రకృతి పర్యావరణాన్ని రక్షించి చెట్లు నాటుదాం ఆరోగ్యంగా ఉందాం అనే నినాదంతో ఈ ప్రాంతంలో ఉచిత నర్సరీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రైతు సోదరులకు ఆధార్ కార్డు పై ఉచితంగా మూడు మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు ఉచితంగా మొక్కలు కావలసినవారు పొందవచ్చు అన్నారు. ఈ ఉచిత నర్సరీలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు సపోటా చిని నిమ్మ పనస నేరేడు మామిడి కొబ్బరి దానిమ్మ గులాబీ చామంతి మందారం మల్లెపువ్వు సంపంగి తదితర పూల మొక్కలు పండ్ల మొక్కలు అందించడం జరుగుతుందన్నారు. రాజా గ్రీన్ యోగా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆధ్యాత్మిక గురువు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ రెడ్డి, మర్రి పల్లె కృష్ణాపురం తదితర గ్రామ ప్రజలు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

## రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం




రాజమహేంద్రవరం,పల్లె వెలుగు ఆదివారం జూన్ 07 :- ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆహార భద్రత ప్రాముఖ్యతపై చర్చించారు. సురక్షితమైన ఆహారమే ఆరోగ్యానికి పునాదని, ఆహార ఉత్పత్తి నుండి వినియోగం వరకు ప్రతి దశలోనూ భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. విద్యార్థులు జంక్ ఫుడ్, బేకరీ పదార్థాలకు దూరంగా ఉండాలని, కలుషిత ఆహారం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ఆహార భద్రతా నియమాలు, చేతుల పరిశుభ్రత, సురక్షిత నీటి వినియోగం ఆవశ్యకతను వివరించారు. విభాగ ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఫార్మ్ టు ప్లేట్ విధానంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన ద్వారా ఆహార పరిశుభ్రతపై సందేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు